ఏడి ప్రతి రు. 50/-

సెప్టెంబరు 2026

స్పందన

ఆధ్యాత్మిక మాస పత్రిక



యెహోవా యోసేపునకు తోడైయుండెను గనుక అతడు వర్ధిల్లుచుండెను

ఆదికాండము 39.2

And the LORD was with Joseph, and he was a prosperous man Genesis 39:2

SPANDANA MAGAZINE

యెహోవా నీకు సమృద్ధిగా మేలు కలుగజేయును. (ద్వితీ. 28.11)

అనే వాగ్ధానముతో ఈ ప్రియులందరికీ పుట్టినరోజు, పెళ్ళిరోజు శుభాకాంక్షలు



అదీర జియా

(చీరాల) ఆగస్ట్ 31వ తేదీ



జోహన్నా శారా

(బెంగుళూరు) 2వ తేదీ



అవినాష్

(విజయవాడ) 14వ తేదీ



అలన్ బెన్సన్

(కెనడా) 16వ తేదీ



రిబ్కా జొన్నకూటి

(US) 17వ తేదీ



షెర్లీన్ అమూల్య

(విజయవాడ) 19వ తేదీ



నవీన్

(రాజమండ్రి) 19వ తేదీ



దీపికా పాల్

(హైదరాబాద్) 20వ తేదీ




జెస్సికా

(డోన్) 22వ తేదీ



జస్వంత్ తమ్మా

(ప్యాలీస్) 28వ తేదీ



Dr. Hemanth Koduri & Dr. Buala Koduri (US)

Wedding Anniversary on 14th September



అహరోన్

(సత్తెనపల్లి) 28వ తేదీ

సంపుటి - 50
సంచిక 9
సెప్టెంబర్ 2026

స్పందన

ఆధ్యాత్మిక మాసపత్రిక

తెలుగు ప్రజల ఆధ్యాత్మిక ఆశీర్వాదాల కోసం 50 సం. రాలుగా దేవుడు దీవిస్తోన్న మాస పత్రిక 'స్పందన'

50
1976 - 2026

స్వర్ణోత్సవ కృతజ్ఞత మహోత్సవాలు



వ్యవస్థాపకులు
కీ॥శే॥ ఆచార్య ఆరార్కే మూర్తి




ప్రచురణకర్త
డా॥ దేవ దండల

లోపలి పేజీల్లో











చందా వివరాలు

స్వదేశంలో	విదేశాలలో
సంవత్సర చందా రు. 500/-	సంవత్సర చందా $ 30
జీవిత సభ్యత్వం రు. 5000/-	జీవిత సభ్యత్వం $ 300
పోషక సభ్యత్వం రు. 500/- (నెలకు)	పోషక సభ్యత్వం $ 30 (6 నెలలకు)

ఆన్‌లైన్‌లో కానుకలు పంపాలనుకుంటే...

అకౌంట్ పేరు (SPANDANA)

యూనియన్ బ్యాంక్,
గుణదల బ్రాంచ్, విజయవాడ.
అకౌంటు నంబరు - 015810100016691
IFSC Code - UBIN0801585

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రామవరప్పాడు, విజయవాడ.
అకౌంటు నంబరు - 31541230212
IFSC Code - SBIN0011100

Scan QR Code


మీకు **Google pay & Phone Pe** ఫెసిలిటీ ఉంటే ఈ QR కోడ్‌ను స్కాన్ చేసి **D. Devasahayam** లేదా **SPANDANA** పేరుమీద **Ph: 73995 77999**కు మీ కానుకలు పంపవచ్చు. అవి బ్యాంకు ఎకౌంట్‌లో చేరుతాయి. అలా మీరు కానుకలు పంపేటప్పుడు మీ స్పందన కోడ్ నంబరు గాని మీ అడ్రసు గాని మీ ఫోన్ నంబరు గానీ తప్పనిసరిగా రాయగలరు.

మీ డబ్బులు అందగానే మీకు ఫోన్ చేస్తాము. ఉత్తరము, రసీదు పంపిస్తాము.

Published by **Devasahayam Dandala** Printed by **David Dandala**, on behalf of **Devasahayam Dandala**.
Printed at **Spandana Offset Printers, # 30-9-2/6, Namburi Vari St, Durga Agraharam, Vijayawada, AP 520002.**
Published from **# 51-4-12 Old ESI Hospital Road, Gunadala, Vijayawada 52004 AP,**
Editor **Devasahayam Dandala**


కార్టూన్ స్పందన

మీరు ఆవగింజంత విశ్వాసము గలవారైతే ఈ కంబళి చెట్టును చూచి నీవు వేళ్ళతో కూడ పెల్లగింపబడి సముద్రములో నాటబడుమని చెప్పినప్పుడు అది మీకు లోబడును; (లూకా 17.6)



విశ్వాసంతో ఏదైనా సాధ్యం!

మీకు ఆవగింజంత విశ్వాసముండినయెడల ఈ కొండను చూచి ఇక్కడి నుండి అక్కడికి పొమ్మనగానే అది పోవును; (మత్తయి 17.20)



విశ్వాసికి ఎదురయ్యే సవాలు | విశ్వాసమే పరిష్కారం! | విశ్వాసంతో ప్రతి అడుగూ విజయమే!

వార్తలు వ్యాఖ్యలు

సేకరణ: రెవ. డా. మిరియాల పార్వతి



స్త్రీ అని పురుషుడని, దాసుడని, స్వతంత్రుడని, ఫలానా దేశం వాడని ఏ బేధం లేదు క్రైస్తవంలో. నేను క్రీస్తును అనుసరిస్తున్నాను అంతే! ఎంత అద్భుతంగా వుందో కదా ఈ సత్యం! ఇవాళ మనలో కొందరు సభ్య సమాజం ఎదుట నేను క్రిస్టియన్ని అని చెప్పుకునే స్థితిలో లేరు. ఎందుకంటే వారు హిందూ దళితులుగా వుంటేనే ప్రభుత్వ రాయితీలు, రిజర్వేషన్లు పొందగలిగేది.

అయితే, "ఐ యామ్ ఎ క్రిస్టియన్" అంటూ విశ్వాసాన్ని వీడక ప్రభువు కొరకు నిలిచింది ఓ పాకిస్తానీ వనిత, ఆసియా బీబి. ఆమె నిరాక్షరాస్యురాలైన ఓ వ్యవసాయ కూలి. 2009లో తోటి ముస్లిమ్ పనివారితో కలిసి నీళ్ళు తాగే సమయంలో ఆమె వారి మనస్థాపకుడు మహమ్మద్ గారిని ఓ వివాదంలో అవమానిస్తూ మాట్లాడిందని నేరారోపణ కేసులో చిక్కుకుంది. నేను అలా మాట్లాడలేదు అంటూ సంజాయిషీ ఇచ్చినా వినకుండా 2010 ఆమెకు కోర్టు మరణశిక్షను విధించింది. ఆ శిక్షను పొందుకునే వరుసలో ఈమె వంతు వచ్చే వరు ఎనిమిది ఏళ్ళ కాలం పట్టింది. ఈ లోగా అక్కడి పంజాబ్ గవర్నర్ సల్మాన్ తసీర్, ఫెడరల్ మినిస్టర్ షాబాజ్ భట్టిలకు మరణ శిక్ష అమలు అయ్యింది.

2018లో పాకిస్తాన్ సుప్రీం కోర్టు ఈమె కేసును తిరిగి ఓపెన్ చేసింది. ఆమె శిక్ష రద్దు కాలేదు, కానీ 2019లో కెనడాలోని తన కుటుంబాన్ని తిరిగి కలుసుకుంది. జైలు శిక్ష, బెదిరింపులు, ప్రాణభయం వీటన్నిటి మధ్యన కూడా ఆసియా బీబి తన విశ్వాసాన్ని కాపాడుకుంది. యేసయ్య నామమున విడుదల కోరుకుంటూ తిరిగి ధైర్యంగా "ఐ యామ్ ఎ క్రిస్టియన్" అని ప్రకటించింది.

ఈమె కథ ఏమి నేర్పిస్తుంది? "మనుష్యుల ఎదుట ఎవరు నన్ను ఒప్పుకుంటారో వారిని పరలోకంలో దూతల ఎదుట నేను ఒప్పుకుంటాను" అన్న ప్రభువు మాట గుర్తుకొస్తోంది కదూ? అలాంటి దృఢ విశ్వాసంతో దినదినపు ఉజ్జీవాభివృద్ధిలో ప్రభువు మనల్ని నడుపించును గాక! ఆమెన్!!



ప్రకృతి విలయం - నేపాల్ జలప్రళయం

యుద్ధాలు, భూకంపాలు, జలప్రళయాలు ఇస్తున్న హెచ్చరికలు ప్రభువు రాకడ సమీపత్వాన్ని చాటుతున్నాయి. ఇవాళ పొంగి పొరలుతున్న భోటెకోషి నదికి ఉపనది అయిన ల్హెండె వరద బీభత్సవానికి జరిగిన ప్రాణనష్టం రోజురోజుకి ఎక్కువవుతోంది.

ఏంటి కారణం? భూకంపం అనుకున్నారు మొదట. నోవహు జలప్రళయం వర్షం, భూమి అడుగున వున్న నీటి ఊటలతో జరిగితే ఇది కొండలలో వున్న మంచు విస్ఫోటం వలన కలిగింది. లాంగ్ లిరుంగ్ పర్వత ప్రాంతం వద్ద వున్న మంచు గడ్డలు కరిగి క్రింద భాగం ఒక్కసారిగా



కూలడంతో మంచు బండరాళ్ళు భారీ ఎత్తున లోయ అడుగు భాగాన్ని బలంగా ఢీకొనడంతో 5.2 తీవ్రతతో భూకంపంలాంటి ప్రకంపనలు ఏర్పడటం వలన ఇది జరిగింది.

గ్రామాలు, వంతెనలు, జనం అంతా కొట్టుకుపోతున్న దృశ్యాలు హృదయ విదారకంగా వుంటూ రేపు మనకు ఏ విపత్తు ఏ వైపు నుంచి వచ్చి కబళిస్తుందో తెలియని స్థితి. అక్కడి పరిస్థితి మారేందుకు ప్రార్థించడమే కాకుండా ప్రభువు ఉగ్రత మన మీదకు రాకుండా జయజీవితం జీవించే అవసరం సర్వమానవాళికి ఎంతగా వుందో ఈ సంభవాలు తెలియజేస్తున్నాయి. జాగ్రత్త పడదాం.

గ్లోబల్ వార్మింగ్ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు ఈ వినాశనానికి కారణం అయితే గ్లోబల్ సిన్ సెన్సేషన్, పెరుగుతున్న పాపయోచనలు ఇంకెంత భీకరంగా శిక్షను తెస్తాయో... ఉలిక్కిపడదాం!

సంతకపు భీమా

వినడానికి క్రొత్తగా వున్నా అది నేను క్రైస్తవుడను అని చాటి చెప్పే ధీమాగా వుంది. మతమార్పిడి చట్టం త్వరలో అమల్లోకి రానున్న నేపథ్యంలో ముంబై ప్రాంతంలోని క్రీస్తు సంఘాలు తమ సభ్యులను, భక్తులను సమ్మతి పత్రాలపై సంతకం చేయమని కోరుతున్నాయి. దీనికి కేవలం ఓ కాగితం పనిగా కాకుండా ఒక భీమాగా, అంటే భవిష్యత్తులో ఎవరైనా మతమార్పిడి ఒత్తిడి చేశారనే ఆరోపణల నుండి రక్షణగా పేర్కొంటున్నారు.

ప్రతి భక్తుడు తాను స్వచ్ఛందంగా ఆరాధనలకు హాజరవుతున్నానని, ఎలాంటి ఒత్తిడి, ప్రలోభం లేదా బెదిరింపుకు లోను కాలేదని ధృవీకరికరించటం ఆ ఫారం మీద సంతకం ఉద్దేశ్యం! ఇందులో పాస్‌పోర్ట్ సైజు ఫొటోతో సహా ఆధార్ లేదా పాన్ వంటి ప్రభుత్వ గుర్తింపు సంఖ్య కూడా అవసరం. ఎవరైనా దౌర్జన్యంగా ప్రశ్నించినప్పుడు చూపించడానికి ఒక రికార్డుగా మాత్రమే వుంటాయి.


ఈ విధానం నిజంగా కూడా అనుసరణీయంగా వుంది కదూ? ఇలాంటి అప్రమత్తత కొంత వరకు సబబే అయినా ఇలా వ్రాతపూర్వకంగా మన క్రైస్తవ విశ్వాసాన్ని ప్రకటింపవలసిన అవసరం లౌకిక రాజ్యంలో ఏర్పడటం బాధాకరమే!

అయినప్పటికీ, ఇలా ప్రకటించడం ఆనందమే! ఈ విధానాన్ని మన సంఘాలలోనూ పాటించడం బావుంటుందంటారా? రహస్య క్రైస్తవులకు ఇబ్బంది కలుగవచ్చు. తమ రిజర్వేషన్ల ప్రిజర్వేషన్‌కు ఈ సంతకపు భీమా చట్టపరం కాకపోయినా హృదయానికి మాత్రం ఆత్మీయ ధీమాగా వుండనంటంలో సందేహం లేదు మరి!

ప్రభుత్వ అనుమతులు తప్పనిసరి

ప్రార్థనా మందిర నిర్మాణానికీ ప్రభుత్వ అనుమతులు తప్పనిసరి అని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు స్పష్టం చేసింది. ప్రార్థనా స్థలం అయినంత మాత్రాన భవన నిర్మాణ నిబంధనల నుండి మినహాయింపు వుందని అంది. జిల్లా కలెక్టర్ ముందస్తు అనుమతి, అలాగే భూమిపై చట్టబద్ధమైన హక్కు ఉండటం తప్పనిసరి అని పేర్కొంది. గతంలో ఆ ప్రదేశంలో ప్రార్థనా స్థలం వున్నదనే కారణంతో క్రొత్త నిర్మాణానికి అవసరమైన అనుమతులను విస్మరించలేమని కోర్టు తేల్చింది.

అసలే ఎలాంటి లూప్ హోల్ దొరుకుతుందా వీళ్ళ మందిరాలను పడగొట్టేద్దామనుకుని వేదుకులాడే కొందరికి హైకోర్టు తీర్పు పదునైన ఆయుధంగా మారగలదు. కనుక ముందుచూపుతో మందిర నిర్మాణం చట్టబద్ధంగా చేసుకోవటం మనకు తప్పనిసరి.



'స్పందన' ఆధ్యాత్మిక మాసపత్రిక పాఠక ప్రియులకు, ఆత్మీయ విశ్వాసులకు ప్రభువైన యేసుక్రీస్తు నామములో శుభములు.

'సొమ్మసిల్లినవారికి బలమిచ్చువాడు ఆయనే శక్తిహీనులకు బలాభివృద్ధి కలుగజేయువాడు ఆయనే... యెహోవాకొరకు ఎదురు చూచువారు నూతన బలము పొందుదురు వారు పక్షిరాజులవలె రెక్కలు చాపి పైకి ఎగురుదురు అలయక పరుగెత్తుదురు సొమ్మసిల్లక నడిచిపోవుదురు.' యెషయా 40.29,31 అనే దివ్యవాగ్దానముతో సెప్టెంబర్ సంచిక పఠనకు ఆహ్వానం తెలియజేస్తున్నాము.

పత్రికపై మీరు చూపుతున్న అపరిమితమైన ప్రేమకు, ఆదరాభిమానాలకు, నిరంతర ప్రార్థనలకు ప్రతి ఒక్కరికీ మా ప్రత్యేకమైన వందనములు. ప్రతి నెలా మన ప్రముఖ దైవజనులు ఆత్మీయ సందేశాలను మీ ముందుకు తీసుకురావడంతో పాటు, దేశవ్యాప్తంగా మరియు ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవ్యానికి సంబంధించిన తాజా వార్తలను అందిస్తున్నాం.

'స్పందన' కేవలం పత్రిక ప్రచురణ మాత్రమే పరిమితం కాకుండా బహుముఖ దైవ పరిచర్యగా కొనసాగుతోంది:

ఆరాధన & ప్రార్థన పరిచర్య: ఆత్మల రక్షణార్థం నిరంతర ప్రార్థనలు.

పేద పిల్లలు & అనాథల సేవ: దిక్కులేని చిన్నారులకు విద్య, ఆదరణ, చేయూత.

విధవరాండ్ర సంక్షేమం: నిస్సహాయ స్థితిలో ఉన్న స్త్రీలకు నిత్యావసరాలు, ప్రేమపూర్వక ఆదరణ.

ఆకలి తీర్చే పరిచర్య: దిక్కులేని వారికి , క్రీస్తు ప్రేమతో శ్రేష్టమైన భోజనాన్ని అందించడం.

ఒరిస్సా ఏజెన్సీ పరిచర్య: ఒరిస్సా రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాలలో ఇప్పటికే 12 దేవుని మందిరాలను నిర్మించి, అక్కడి విశ్వాసులను ఆత్మీయంగా, భౌతికంగా బలపరచడం.

ప్రార్థించండి

రోజురోజుకూ కాగితం ధరలు, ప్రింటింగ్ వ్యయం ఇతర నిర్వహణ ఖర్చులు విపరీతంగా పెరగడం వల్ల 'స్పందన' మాసపత్రిక ఆర్థికంగా కొంత ఒత్తిడిని ఎదుర్కొంటోంది. ఈ క్లిష్ట సమయంలో పత్రిక ఈ పరిచర్యలన్నీ నిరాటంకంగా కొనసాగడానికి మీ ప్రార్థనాపూర్వక సహకారం ఎంతో అవసరం.

'ఔదార్యము గలవారు వర్ధిల్లుదురు; నీళ్లు పోయువారికి నీళ్లు పోయబడును.' (సామెతలు 11:25)

దేవుని రాజ్య విస్తరణలో మీ వంతు చేయూతను అందించి, ఈ పరిచర్యలో భాగస్వాములు కావాలని ప్రేమతో మనవి చేస్తున్నాము.

ఒడిశా ఏజెన్సీలో ఘనంగా మరో

నూతన ప్రార్థనా మందిర నిర్మాణం – దేవుని నామానికే మహిమ!











సువార్త వెలుగు చేరని ప్రాంతాలలో దేవుని రాజ్యాన్ని విస్తరింపజేయాలనే లక్ష్యంతో 'స్పందన' పరిచర్య ఒడిశా రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాలలో దేవుని రాజ్య విస్తరణ కొరకు నిరంతరం ముందుకు సాగుతోంది. ఇప్పటికే ఆ ప్రాంతాలలో 12 మందిరాలను నిర్మించిన దేవుడు, తన అపారమైన కృపతో మరో నూతన ప్రార్థనా మందిరాన్ని నిర్మించడానికి మార్గాన్ని సుగమం చేసి, నిర్మాణాన్ని జయప్రదంగా ముగించారు.

అంధకారంలో ఉన్న ఆత్మలకు జీవవాక్యపు వెలుగును అందించేందుకు, స్థానిక విశ్వాసులు ఏకమనస్సుతో కూడుకొని ప్రభువును స్తుతించడానికి ఈ ప్రార్థనా మందిరం ఒక ఆత్మీయ ఆశ్రయ దుర్గంగా నిలవనుంది.

'ఆకాశమందున్న దేవుడే మా కార్యమును సఫలపరచును గనుక ఆయన దాసులమైన మేము లేచి కట్టుదుము.' నెహెమ్యా 2:20

ఈ నూతన మందిర నిర్మాణానికి తమ హృదయపూర్వకమైన ప్రార్థనలతో పాటు, ఉదార మనస్సుతో ఆర్థిక సహకారాన్ని అందించి దేవుని పనిలో భాగస్వాములైన హైదరాబాద్ నుండి నా ప్రియ స్నేహితుడు, సమీప బంధువు డా. వన్నెల కిశోర్ గారి ప్రియమైన కుటుంబాన్ని ప్రభువైన యేసుక్రీస్తు నామములో ప్రత్యేకంగా అభినందిస్తున్నాము.

'నీవు చేసిన పనికి యెహోవా ప్రతిఫలమిచ్చును గాక; ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా రెక్కలక్రింద ఆశ్రయించుటకై నీవు వచ్చితివి; ఆయన నీకు సంపూర్ణ బహుమానమిచ్చును గాక.' రూతు 2:12

దేవుని గృహ నిర్మాణానికి చేదోడువాదోడుగా నిలిచిన ఆ కుటుంబాన్ని, వారి సంతానాన్ని, వారి సమస్త ప్రయాసలను ప్రభువు తన పరలోకపు ఆశీర్వాదాలతో సమృద్ధిగా దీవించి, వర్ధిల్లజేయును గాక! ఆమేన్.

స్పందన స్వర్ణోత్సవ కృతజ్ఞతా మహోత్సవాలు



2026 నవంబరు మాసంతో 50 వసంతాల పరిచర్యను పూర్తి చేసుకొని 51వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ తరుణంలో, దేవుని నామ మహిమార్థమై 'స్పందన ఆధ్యాత్మిక మాసపత్రిక స్వర్ణోత్సవ కృతజ్ఞతా మహోత్సవాలను (Golden Jubilee Celebrations)' అత్యంత ఘనంగా నిర్వహించాలని ఆశపడి ప్రార్థిస్తున్నాం.

గడచిన ఐదు దశాబ్దాలుగా వేలాది కుటుంబాలకు ఆత్మీయ వెలుగును అందించిన దేవుని విశ్వసనీయతను ఘనపరచడమే ఈ మహోత్సవాల ముఖ్య ఉద్దేశం.

'యెహోవా మాకొరకు గొప్పకార్యములు చేసియున్నాడు, అందునుబట్టి మేము సంతోషభరితులమైతివి.'

కీర్తనలు 126:3

నేటి రోజుల్లో ఇంతటి మహోన్నతమైన కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో వ్యయప్రయాసలతో కూడుకున్న పని అని తమకు ప్రేమతో మనవి చేస్తున్నాము. ఈ దైవ కార్యానికి కావలసిన వనరులను ప్రభువే సమకూర్చాలని, పరలోకపు ద్వారాలను తెరిచి అవసరమైన సమస్త ఆర్థిక సహాయాన్ని ప్రసాదించాలని విశ్వాసంతో ఎదురుచూస్తున్నాం.

నవంబర్ 2026 లో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ప్రార్థనాపూర్వకంగా ఏర్పాట్లు చేస్తున్నాం.

ఒకవేళ పరిస్థితుల దృష్ట్యా నవంబరులో వీలుకాని పక్షంలో, ప్రభువు చిత్తానుసారంగా జనవరి 2027 లో ఈ కృతజ్ఞతా మహోత్సవాలను అత్యంత ఆత్మీయంగా కలిగి ఉంటాము.

'నా దేవుడు తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తుయేసునందు మహిమలో మీ ప్రతి అవసరమును తీర్చును.'

ఫిలిప్పీయులకు 4:19

ఈ స్వర్ణోత్సవ వేడుకలు దేవుని నామానికే ఘనత తెచ్చేలా, సమస్త ఆటంకాలు తొలగిపోయి ఆర్థిక వనరులు సమకూరేలా మీ నిత్య ప్రార్థనలలో ఈ మహోత్సవాన్ని ప్రత్యేకంగా జ్ఞాపకం చేసుకోవాల్సిందిగా హృదయపూర్వకంగా కోరుచున్నాము.

దేవుని ఉచితమైన కృప, శాంతి మీకందరికీ తోడైయుండును గాక! ఆమేన్.







ఘనంగా అంతర్జాతీయ గాన సువార్తికులు డా॥ జాన్ బిల్‌మోరియా గారి 80వ జన్మదిన వేడుకలు

అంతర్జాతీయ గాన సువార్తికులు డా॥ జాన్ బిల్మోరియా గారి 80వ జన్మదిన వేడుకలు దైవ కృపలో, దేవుని నామ మహిమార్థమై అత్యంత వైభవంగా ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగాయి. ఆగస్టు 14, 15, 16 తేదీలలో మూడు రోజుల పాటు ప్రత్యేక కృతజ్ఞతా కూటాలు నిర్వహించబడ్డాయి.

మొదటి రోజు: (ఆగస్టు 14 సాయంత్రం)

ప్రారంభ దినాన డా॥ జాన్ బిల్మోరియా గారు తమ మధురమైన గీతాలాపనతో సభను పరవశింపజేసి దేవుని నామాన్ని స్తుతించారు. అనంతరం ప్రియ సహోదరులు పాస్టర్ పలిశెట్టి మోహన్ గారు దేవుని జీవవాక్యాన్ని అందించి, కూడివచ్చిన విశ్వాసులను ఆధ్యాత్మికంగా బలపరిచారు.



డా॥ జాన్ బిల్మోరియా



పాస్టర్ మోహన్ పలిశెట్టి

రెండవ రోజు ఉ॥ యూత్ మీటింగ్ (ఆగస్టు 15)

యవ్వన బిడ్డల ఆత్మీయ ఎదుగుదల కొరకు ప్రత్యేకంగా యూత్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ కూటమిలో డాక్టర్ ఏంజెల్ గారు, పాల్ ప్రసాద్ దండల గారు దేవుని వాక్య పరిచర్యను అందించడంతో పాటు, ఆత్మీయ గీతాలతో దేవుని నామాన్ని మహిమపరిచారు.

యువతీ యువకులలో వాక్య పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు నిర్వహించిన బైబిల్ క్విజ్ పోటీలలో యవ్వన బిడ్డలు ఎంతో ఉత్సాహంతో, ఆసక్తిగా పాల్గొన్నారు.



యూత్ మీటింగ్‌లో వాక్యపరిచర్య చేస్తున్న డా॥ ఏంజెల్

రెండవ రోజు సా॥ జన్మదిన వేడుకలు (ఆగస్టు 15):

డాక్టర్ జాన్ బిల్మోరియా గారి 80వ వసంతాల కృతజ్ఞతా సభ దైవ సన్నిధిలో ఘనంగా జరిగింది.

ఈ విశేష కూటమికి యు.సి.పి.ఐ.సి (UCPIC) జాతీయ అధ్యక్షులు డాక్టర్ కోలా గారు ముఖ్య అతిథిగా విచ్చేశారు.


డా॥ దేవ గారు దేవుని శక్తివంతమైన వాక్యాన్ని ప్రకటించారు.

బిషప్ రక్షణానందం గారు, పాస్టర్ జయకుమార్ గారు, పాస్టర్ బీరారాజు గారు, పాస్టర్ బి. రవికాంత్ గారు తదితర దైవజనులు పాల్గొని బిల్మోరియా గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, దేవుని నామాన్ని స్తుతించారు.

ఈ వేడుకలలో డా॥ జాన్ బిల్మోరియా గారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దశాబ్దాలుగా గాన పరిచర్య ద్వారా ప్రపంచవ్యాప్తంగా దేవుని సువార్తను ప్రకటిస్తున్న ఈ దైవజనుడి ఆయురారోగ్యాలను, పరిచర్యను బట్టి కూడివచ్చిన వారందరూ దేవునికి హృదయపూర్వక కృతజ్ఞతా స్తోత్రాలు చెల్లించారు.



బిషప్ రక్షణానందం గారు



పాస్టర్ జి. దేవరాజు గారు



జన్మదిన వేడుకల్లో డా॥ జాన్ బిల్మోరియా దంపతులను ఘనంగా సన్మానిస్తున్న దైవ సేవకులు



ఆచార్య ఆరాధ్య

పరమగీతము గ్రంథ వ్యాఖ్యానము



ధ్యానాంశం:
8వ అధ్యాయం
1 నుండి 8 వరకు

క్రీస్తు నందు మీకందరికీ శుభం. మన పాఠం పరమగీతము 8.1-8 వరకు...

పరమగీతమంతా ఒక ప్రేమ కావ్యం. ఇది ఒక ప్రేమ పాట. వైవాహిక ప్రేమ ఎంత సన్నిహితమో పరమగీతంలో వ్యక్తంచేయబడింది.

"నేను నిన్ను ప్రేమిస్తున్నాను" అని కాపరి అంటున్నాడు, ఇ ది ప్రణయం. పరస్పరం వధూవరులు తమ ప్రేమభావాలను వ్యక్తంచేస్తున్నారు. సొలొమోను ఉన్నాడు. షూలమ్మీతి అతణ్ణి ఒక సోదరుడిగాని చూస్తున్నది. షూలమ్మీతి అంటున్నది: "నా తల్లి వద్ద స్తన్యపానము చేసిన ఒక సహోదరునివలె నీవు నా యెడల ఉండిన ఎంత మేలు! అప్పుడు నేను బయట నీకు ఎదురై ముద్దాడేదాన్ని. ఎవరూ నన్ను నిందించరు." ఈమె సొలొమోనును ఒక సోదరునివలె చూస్తున్నది. కానీ ఆమె హృదయంలో తన ప్రియ కాపరికి మాత్రమే స్థానమున్నది. అది ఆయనకు మాత్రమే, మరెవరికీ ఆ స్థానం ఇవ్వబడదు.







షూలమ్మీతి అంటున్నది: "నేను నీకు మార్గదర్శినవుతాను. నిన్ను నా తల్లి ఇంట చేరుస్తాను. నీవు నాకు ఉపదేశం చేస్తావు. సంభార సమ్మేళిత ద్రాక్షారసమును, దాడిమ ఫలరసమును నీకిస్తాను. కానీ నా ప్రియ కాపరి ఎడమచేయి నా తల క్రింద ఉన్నది. అతని కుడిచేయి నన్ను కౌగిలిస్తున్నది. యెరూషలేము కుమార్తెలారా! ప్రేమకు లేవాలని ఇచ్ఛ పుట్టే వరకు లేపకుము అని, కలతపరచకుము అని మీరు నాకు ప్రమాణం చేయాలి."

దేవుని బిడ్డలారా! వింటున్నారా? వధూవరులు పరస్పరం తమ కోరికలను పంచుకుంటారు. సన్నిహితంగా ఉండాలని కోరుకుంటారు. తన ప్రియుడు, తన భర్త తనతో ఉండిపోవాలి, వారి ప్రేమ క్షణక్షణము అధికమవ్వాలి. సొలొమోను తనకు సోదరుడితో సమానము. అతణ్ణి గౌరవిస్తుంది కానీ, తన ప్రియుణ్ణి, తన ప్రియ కాపరిని హృదయంలో చేర్చుకుంటుంది. కాపరిపట్ల తన ప్రేమ ప్రత్యేకమైనది. తాను తన ప్రియుణ్ణి తీసుకువెళ్తుంది, అతడు అక్కడ ఉపదేశం చేస్తాడు. ఆమె అనగా తల్లి, ఆ ఇంటావిడ తమకు మధురమైన పానీయం వడ్డిస్తుంది. ఆ ఇంట అందరూ సంతోషంగా కాలం గడుపుతారు.

కాపరి, షూలమ్మీతి, ఆమె తల్లి, చెల్లెళ్లు అందరూ కలిసి ఆనందిస్తారు. తన ప్రియుని ఎడమచేయి తన తల క్రింద ఉన్నది, అతని కుడిచేయి ఆమెను కౌగిలిస్తుంది. అనగా ఆమె తన ప్రియుని ప్రేమను, సాన్నిహిత్యాన్ని ఎంతగానో కోరుతోంది. పరమగీతం 2.6వ వచనం కూడా ఇదే మాట అంటోంది: "అతని ఎడమచేయి నా తల క్రింద ఉన్నది, కుడిచేత అతడు నన్ను కౌగిలిస్తున్నాడు."

యెరూషలేము కుమార్తెలను ఆమె పిలుస్తున్నది. వారిని సాక్షులనుగా ఏర్పరచుకుంటోంది. ఆమె ప్రేమభావాలు స్వచ్ఛమైనవి. వారిచేత ప్రమాణము చేయించుకుంటోంది. ఇందులో ఎట్టి బలవంతము లేదు. ఎవరూ ఆమె మీదికి ఒత్తిడి తేనక్కర్లేదు.

5వ వచనం: "తన ప్రియుని మీద ఆనుకొని అరణ్యమార్గమున వస్తున్నది ఈమె యువతే. జల్దరు వృక్షము క్రింద నేను నిన్ను లేపాను. అక్కడ నీ తల్లికి నీ వలన ప్రసవ వేదన కలిగింది. నిన్ను కన్న తల్లి అక్కడే ప్రసవ వేదన పడింది. ప్రేమ మరణమంత బలవంతమైనది. ఈర్ష్య పాతాళమంత కఠోరమైనది. దాని జ్వాలలు అగ్నిజ్వాలా సమములు. అది యెహోవా పుట్టించే జ్వాల. నీ హృదయము మీద నన్ను నామాక్షరముగా ఉంచు. నీ భుజమునకు నామాక్షరముగా నన్ను ఉంచు. అగాధ సముద్ర జలము ప్రేమను ఆర్పజాలదు. నదీ ప్రవాహ జలములు దానిని ముంచివేయజాలవు. ప్రేమకై ఒకడు తన స్వాస్థ్యమంతా ఇచ్చినా తిరస్కారముతో అతడు తోసివేయబడతాడు."

ప్రేమ ఎంతో బలమైనది, ప్రేమ ఒక మహా శక్తి. పవిత్ర ప్రేమ ప్రభావము గలది. షూలమ్మీతి ఊహలు తన కాపరిని గురించే, తన ప్రియుణ్ణి గురించి తలంచినప్పుడల్లా ఆమె స్పృహతప్పి పడిపోతున్నది. వెనుకటి అనుభవాలను జ్ఞాపకం చేసుకుంటున్నది. ప్రేమాతిరేకము చేత ఆమె మూర్ఛిల్లుతున్నది.

దేవుని బిడ్డలారా! ప్రేమ ఎంతో బలమైనది, ప్రేమ ఒక మహా శక్తి. పవిత్ర ప్రేమ ప్రభావము గలది. షూలమ్మీతి ఊహలు తన కాపరిని గురించే, తన ప్రియుణ్ణి గురించి తలంచినప్పుడల్లా ఆమె స్పృహతప్పి పడిపోతున్నది. వెనుకటి అనుభవాలను జ్ఞాపకం చేసుకుంటున్నది. ప్రేమాతిరేకము చేత ఆమె మూర్ఛిల్లుతున్నది. నిజమైన ప్రేమ ఊహలకు, తలంపులకు మాత్రమే పరిమితము కాదు. ప్రేమ పారవశ్యంలో ఆమె మాట్లాడుతుంది. తన ప్రియుని గుణాతిశయములను యెరూషలేము కుమార్తెలతో పంచుకుంటోంది.

ఊహలు, కోరికలు నెరవేరినప్పుడు ప్రేమ సార్థకమవుతుంది. ఊహలు క్రియలలోకి పొడిగించబడతాయి. తన ప్రియునియందు ఆమెకు ఎంతో విశ్వాసమున్నది. విశ్వాసము క్రియాత్మకం, అనుభవజ్ఞానము లేని విశ్వాసము ఊహలలోనే అంతరించిపోతుంది. షూలమ్మీతి యెరూషలేము కుమార్తెలతో అంటున్నది: "నా ప్రియుడు నాతో ఉన్నాడు, నేను ఆయనతో ఉంటాను. ఆయన నన్ను తన చేతులతో పట్టుకున్నాడు. మీరు నన్ను తొందర చేయవద్దు."

అప్పుడు ఆమె బంధువులలో ఒకరన్నారు: "తన ప్రియుని మీద ఆనుకొని అరణ్యమార్గమున వస్తున్నదే ఈమె యువతే."

ఆమె అంటోంది: "జల్దరు వృక్షము క్రింద నేను నిన్ను లేపాను. నిన్ను కన్న తల్లి అక్కడే ప్రసవ వేదన పడింది." ఇది ఆమె అనుభూతి. ఆమె రానురాను ఎంతో అనుభవజ్ఞానం సంపాదించుకుంటోంది. వ్యక్తిగత ఆరాధనలో ఆయనతో సహవాసం చేయగలవు, ఆయనను ఆనుకొని అరణ్యంలో ప్రయాణం చేయగలవు, ఉద్యానవనంలో ఆయన పొందును అనుభవించగలవు. ఎక్కడున్నా, ఇంటా బయటా ఆయన నీకు తోడై ఉన్నాడు. నీవు ఆయనతో ఉన్నావు.

షూలమ్మీతి తన ప్రియునితో అంటున్నది. ఇది దార్శనిక సంభాషణ. మరణం బలమైనదా? అయితే ప్రేమ అంతకంటే బలమైనది. ఈ ప్రేమ ఈర్ష్య, అసూయ లేనిది. ఈర్ష్య ఘోరమైనది, కానీ దేవుడు పుట్టించే ప్రేమజ్వాల పవిత్రమైనది.

"నా ప్రియ కాపరీ! నీ హృదయము మీద నన్ను నామాక్షరముగా ఉంచుకోవా? నా ప్రేమ ఆరనిది, ఎవరూ దీనిని ఆర్పజాలరు. నదీ ప్రవాహములు వచ్చి పైబడినా అవి ఈ ప్రేమను ముంచివేయజాలవు. ఎవడైనా తన ఆస్తి అంతా ఇచ్చినా దానితో ప్రేమను కొనలేడు. అట్టి ప్రేమికుడు తిరస్కరించబడతాడు."

ప్రేమ ఎంతో బలమైనది. హృదయం మీద నామాక్షరం, ముద్ర యాజమాన్యాన్ని చూపుతుంది. హృదయం మీదనే కాదు, భుజం మీద కూడా ముద్ర ఉంది. వారిద్దరూ దేవుడు జత చేసిన జంట. దేవుడు జతపరిచిన వారిని ఎవరూ వేరు చేయలేరు. "మరణము వారిని ఎడబాపే వరకు వారు భార్యాభర్తలు" అని పెండ్లి ప్రమాణాలలో చెప్పుకుంటారు. అయితే మరణము కూడా మనలను క్రీస్తు ప్రేమ నుండి ఎడబాపనేరదు.

అపొస్తలుడైన పౌలు రోమా పత్రిక 8.35లో ఇదే మాట అంటున్నాడు: "క్రీస్తు ప్రేమ నుండి మనలను ఎడబాపే వాడెవడు? మరణమైనా, జీవమైనా, దేవదూతలైనా, ప్రధానులైనా, ఉన్నవియైనా, రాబోయేవియైనా, అధికారులైనా, ఎత్తైనా, లోతైనా, సృష్టించబడిన మరేదైనా మన ప్రభువైన క్రీస్తు యేసు నందలి దేవుని ప్రేమ నుండి మనలను ఎడబాపనేరవని రూఢిగా నమ్ముచున్నాను."

దేవుని ప్రేమ శాశ్వతమైనది, అగ్నిజ్వాల వంటిది. దానిని ఎవ్వరూ ఆర్పలేరు. ప్రేమ అమూల్యమైనది, ఐశ్వర్యమును మించినది.



1. వెంకటేశ్వరరావు (ముక్కపాడు) – పక్షవాతం నుండి స్వస్థత కోసం
2. గీత (విజయవాడ) – గర్భఫలం కోసం
3. పద్మావతి (కర్నూలు) – ఆరోగ్యం కోసం
4. నాగేశ్వరమ్మ (ఉంగుటూరు) – కేన్సర్ నుండి స్వస్థత కోసం
5. కృష్ణ (ఒట్లూరు) – కుటుంబ క్షేమాభివృద్ధి కోసం
6. కృపాకర్ (గిద్దలూరు) – సంపూర్ణ ఆరోగ్యం కోసం
7. ప్రెయిజీ (గిద్దలూరు) – జ్వరం నుండి స్వస్థత కోసం
8. హెప్సీబా (నాగాయలంక) – గుండెలో రంధ్రం వుంది, స్వస్థత కోసం
9. ప్రకాశ్ (కోసూరు) – నరాలు, కండరాల బలహీనత నుండి స్వస్థత కోసం
10. వినోద్‌కుమార్ (విజయవాడ) – వ్యసనాల నుండి విడుదల కోసం
11. అనిత (తిరుచుర్) – కేన్సర్ నుండి స్వస్థత కోసం
12. ఇవాన్ సర్ధిక్ (మంగళగిరి) – ఆరోగ్యం కోసం
13. జయశీల (వరంగల్) – కుటుంబ సమస్యల నుండి విడుదల కోసం
14. సుబ్రహ్మణ్యం (విజయవాడ) – రక్షణ కోసం
15. జెకర్యా (నల్గొండ) – కీడ్నీ ప్రాబ్లమ్, కాలు ఫ్రాక్చర్, సంపూర్ణ స్వస్థత కోసం
16. త్రివేద్ (విజయవాడ) – మారుమనస్సు, రక్షణ కోసం
17. సురేంద్ర (కొల్లూరు) – కిడ్నీ ప్రాబ్లం, స్వస్థత కోసం
18. శారా ఇవాన్సీ (మంగళగిరి) – నెలల పసిపాప ఫిట్స్ నుండి స్వస్థత కోసం
19. హరిప్రసాద్ (గన్నవరం) – షుగర్ కంట్రోల్ అయ్యేటట్లు, కాలు గాయం స్వస్థత కోసం
20. మోహన్‌రావు (విజయవాడ) – మారుమనస్సు కోసం
21. శివరామకృప (విజయవాడ) – ఆర్థికాశీర్వాదాల కోసం
22. సంతోషమ్మ (వరంగల్) – కుటుంబ ఆదరణ, పోషణ, సంపూర్ణ ఆరోగ్యం కోసం
23. కృష్ణమూర్తి (విజయవాడ) – మారుమనస్సు, రక్షణ కోసం
24. ఒలీవియా (విజయవాడ) – సైతాను శక్తుల నుండి విడుదల కోసం
25. ఎస్తేరమ్మ (విజయవాడ) – కుటుంబంలో సమాధానం కోసం
26. విజయలక్ష్మి (ఉంగుటూరు) – కేన్సర్ నుండి స్వస్థత కోసం
27. చిన్ని (విజయవాడ) – వ్యసనాల నుండి విడుదల కోసం
28. ప్రసాద్ (నంధ్యాల) – మారుమనస్సు, రక్షణ కోసం
29. సామ్యూల్ (నంధ్యాల) – ఆరోగ్యం కోసం
30. దీప్తి (నంధ్యాల) – ఆరోగ్యం కోసం

ముఖచిత్ర కథనం

వర్ధిల్లిన యోసేపు

డా॥ దేవ దండల



యోసేపు జీవిత ప్రయాణంలో కనిపించే మూడు వస్త్రాలు కేవలం భౌతికమైన దుస్తులు మాత్రమే కాదు; అవి ఒక విశ్వాసి రక్షణ పొందిన క్షణం నుండి మహిమను పొందే వరకు సాగే ఆత్మీయ ఎదుగుదల దశలను స్పష్టంగా తెలియజేస్తాయి.

మొదటి వస్త్రం: విచిత్రమైన నిలువుటంగీ – రక్షణ, తండ్రి కృప

తండ్రియైన యాకోబు యోసేపుపై ఉన్న విశేషమైన ప్రేమతో ఈ వస్త్రాన్ని బహుమతిగా ఇచ్చాడు (ఆదికాండము 37:3).

ఆత్మీయ దశ: రక్షణ – ప్రత్యేకత

ఉచితమైన కృప: యోసేపు తన సొంత క్రియల ద్వారా ఈ వస్త్రాన్ని సంపాదించలేదు; తండ్రి ఉచితంగా అనుగ్రహించాడు. విశ్వాసి కూడా తన క్రియల వల్ల కాక, కేవలం తండ్రి కృప ద్వారానే క్రీస్తు నీతి వస్త్రాన్ని ధరిస్తాడు (ఎఫెసీయులకు 2:8–9, యెషయా 61:10).

తీసివేయబడుట (శ్రమల ఆరంభం): అన్నలు అసూయతో ఆ వస్త్రాన్ని చింపి, రక్తంలో ముంచి, యోసేపును గుంటలో పడేశారు. విశ్వాసి రక్షణ పొందిన వెంటనే ఆత్మీయ యుద్ధం, శోధనలు, శ్రమలు ప్రారంభమవుతాయి.

రెండవ వస్త్రం:

పోతీఫరు ఇంట సేవకుని వస్త్రం – శోధన, పరిశుద్ధత

ఐగుప్తులో బానిసగా అమ్మబడిన యోసేపు, పోతీఫరు ఇంట్లో పరిచారకునిగా పనిచేస్తూ ఈ వస్త్రాన్ని ధరించాడు (ఆది 39:1–12)

ఆత్మీయ దశ: పరిశుద్ధీకరణ – విధేయత

పాపమునకు దూరముగా పారిపోవుట: పోతీఫరు భార్య పాపము చేయమని బలవంతం చేసినప్పుడు, యోసేపు తన వస్త్రాన్ని ఆమె చేతిలోనే విడిచిపెట్టి బయటకు పారిపోయాడు (ఆది 39:12).

ఆత్మీయ సత్యం: భౌతికమైన వస్త్రం లేదా పరువు పోయినా పర్వాలేదు కానీ, దేవుని దృష్టిలో పరిశుద్ధత, మనస్సాక్షి కోల్పోకూడదనే తీర్మానాన్ని ఇది సూచిస్తుంది. లోకాశలను, పాపపు శోధనలను విసర్జించే పరిశుద్ధ జీవితానికి ఇది నిదర్శనం (2 తిమోతి 2:22).

చెరసాల అనుభవం: వస్త్రం కోల్పోయినందుకు నిందలు, చెరసాల శిక్ష అనుభవించాల్సి వచ్చింది. దేవుడు ఒక వ్యక్తిని హెచ్చించే ముందు శ్రమల కొలిమిలో పుటము వేస్తాడు (కీర్తన 105:18–19).


మూడవ వస్త్రం: ఫరో ఇచ్చిన రాజ వస్త్రం – మహిమ, అధికారం

కలల భావాన్ని వివరించి చెరసాల నుండి బయటకు వచ్చిన యోసేపుకు ఫరో సన్నపు నార వస్త్రాలను, బంగారు గొలుసును ధరింపజేశాడు (ఆదికాండము 41:42).

ఆధ్యాత్మిక దశ: హెచ్చింపు – మహిమ

సింహాసనపు అధికృత: శ్రమలు, నిందలు, శోధనలను జయించిన తర్వాత యోసేపు ఐగుప్తు దేశమంతటిపై అధిపతిగా నియమించబడ్డాడు.

ఆత్మీయ సత్యం: దేవుని కొరకు శ్రమలను సహించి, నమ్మకంగా నిలిచిన విశ్వాసికి దేవుడు ఇచ్చే జీవకిరీటం, పరలోక మహిమ, క్రీస్తుతో కూడా పరిపాలించే అధికారాన్ని ఇది సూచిస్తుంది (2 తిమోతి 2:12, ప్రకటన 3:21). సిలువను మోయకుండా కిరీటం దక్కదు; సేవకుని వస్త్రం ధరించి శోధనను జయించకుండా రాజ వస్త్రాన్ని ధరించలేము అనేదే యోసేపు వస్త్రాల క్రమం నేర్పే మూల సత్యం.



Young people today face many challenges, especially the pressure that comes from their peers. A few moments ago, we were discussing this very issue. I once asked the president of one of our great universities, "What is the greatest problem you face on this campus?"

He answered, "Emptiness and Uncertainty." And perhaps the hardest word for many young people to say today is the simple word: **No.**

The Hardest Word

Whether it is drugs, cigarettes, illicit sex, or some other temptation, saying "no" is often difficult. Do you say no when peer pressure comes?

Do you say no when emotions rise and excitement takes hold?

The Bible teaches that temptation is common to all people. *'No temptation has seized you except what is common to man. And God is faithful; he will not let you be tempted beyond what you can bear. But when you are tempted, he will also provide a way out so that you can stand up under it.'* 1 Corinthians 10:13

You may ask, "Did Jesus experience temptations like these?"

Yes, He did.

The moment temptation comes, God provides a way of escape. There is always a way out.

God provides it, but you must choose to take it. When you make that decision, the Holy Spirit is there to strengthen you, help you, and give you courage.

The Need for Self-Discipline

Today we have cable television and countless viewing options. But with those opportunities comes responsibility. You must discipline yourself. You must learn to say: "No, I am not going to spend all my time in front of that screen."

In many lives, not only television, cell phone also has become an idol.

Jesus said: "And take heed to yourselves, lest at any time your hearts be overcharged with surfeiting, and drunkenness, and cares of this life, and so that day come upon you unawares." Luke 21:34. The Apostle Paul wrote in Romans 13:14. Peter also warned in 1 Peter 4:3

What about you? Do you live a disciplined life?

Is your life organised in such a way that you can say no to the things that damage your body and weaken your spiritual life?

Your Body Is God's Temple

The Bible teaches that your body is the temple of the Holy Spirit. God does not dwell merely in church buildings. God dwells within His people. When believers gather together, they form the Church,

and the buildings we use become sacred places of worship. Yet the true temple of God is the believer.

How tragic it is when people harm their bodies by the way they live and by the choices they make.

Joseph: A Young Man Who Said No



One of the greatest examples of saying no is found in the life of Joseph. Joseph was deeply loved by his father. His brothers became jealous and resentful because of that favour. At first, they plotted to kill him.

After that he became a slace in Potiphar's house. He was young, strong, and handsome. Genesis 39 records one of the greatest temptations in the Bible. Potiphar's wife desired Joseph and repeatedly invited him to sin with her.

She urged him to come and lie with her. But Joseph refused. Day after day she pressured him. Finally, Joseph was thrown into prison. Joseph said no.

And God was with Joseph in prison. The Lord eventually raised him from a prison cell to become the ruler of Egypt under Pharaoh. Through Joseph, God preserved nations and ultimately saved his own family.

History was changed because one young man chose to say no.

God's Gift and God's Boundaries

The Bible teaches that sex itself is not sinful. It is God's gift. The sin lies in its misuse. God created the capacity for marital intimacy, but He established boundaries for its expression.



Those boundaries are marriage. Adultery is wrong. Sexual relations out side marriage are also wrong.

The world constantly promotes sexual temptation. The atmosphere around us is saturated with sexual messages. How does a young person say no?

I do not believe young people can consistently say no in their own strength. They need Christ. They need the power of the Holy Spirit.

Through His supernatural strength, it becomes possible to stand firm. It is not easy. But it is possible.

The Marks of a Christian

One of the distinguishing marks of a Christian is self-control. Another is self-discipline.

When temptation comes, do not linger around it. Do not argue with it. Do not entertain it. Run from it. That is the challenge before every believer. To live under the control of Christ. To exercise self-discipline. To depend upon the Holy Spirit. And when temptation comes, to have the courage to say: **No.**





మహిళా స్పందన

అసాధారణమైన నిర్మాణకర్త షెయెరా

బ్రదర్ సుధాకర్ బాబు కోన



హీబ్రూ మూలాల ప్రకారం 'షెయెరా' అంటే: 'రక్త సంబంధీకురాలు', 'మాంసము' లేదా 'శరీరము' అని కూడా అర్థం వస్తుంది. బైబిల్‌లో పేర్లకు వాటి అర్థంతో పాటు అవి సూచించే వ్యక్తిత్వానికి కూడా ప్రాముఖ్యత ఉంటుంది. షెయెరా విషయంలో ఈ పేరును ఇలా అర్థం చేసుకోవచ్చు.

1. వంశ గౌరవం: ఎఫ్రాయిము వంశం తీవ్రమైన శోకంలో ఉన్నప్పుడు (కుమారులు చనిపోయినప్పుడు), ఆ వంశానికి రక్త సంబంధీకురాలుగా ఆమె నిలబడి, ఆ వంశాన్ని తిరిగి నిర్మించింది.

2. స్థిరత్వం: పట్టణాలను నిర్మించడం అంటే ఒక సమాజానికి ఆకృతిని ఇవ్వడం. ఆమె తన వంశపు వారసత్వానికి ఒక బలమైన రూపాన్ని ఇచ్చింది.

షెయెరా తన పేరుకు తగ్గట్టుగానే తన వంశీయులకు ఆత్మీయ, భౌతిక రక్షణనిచ్చే 'నిర్మాణకర్త'గా నిలిచింది.

షెయెరా ఎఫ్రాయిము వంశానికి చెందిన స్త్రీ. ఈమె ఎఫ్రాయిము కుమారుడైన బెరీయా కుమార్తె (1 దిన 7:23-24). బైబిల్‌లో పురుషులు రాజ్యాలను ఏలడం, యుద్ధాలు చేయడం ఎక్కువగా కనిపిస్తుంది. కానీ ఒక స్త్రీ పట్టణాలను నిర్మించిందని వ్రాయబడటం చాలా విశేషం.

షెయెరా జీవితం నుండి ముఖ్య పాఠాలు

1. నష్టపోయిన కుటుంబంలో ఆశ కిరణం

షెయెరా తాతగారైన ఎఫ్రాయిము తన కుమారులు చంపబడినప్పుడు తీవ్రమైన దుఃఖంలో ఉన్నాడు. ఆ దుఃఖం నుండి పుట్టిన సంతానమే బెరీయా. ఆ వంశంలో పుట్టిన షెయెరా, తన వంశపు గౌరవాన్ని కేవలం కాపాడటమే కాకుండా, నూతన నిర్మాణాలతో దానిని ఉన్నత స్థానంలో నిలబెట్టింది (1 దినవృత్తాంతములు 7:22-24).

మన గతం ఎంత దుఃఖంతో నిండి ఉన్నా, దేవుని కృప ఉంటే మనం కొత్త చరిత్రను సృష్టించగలము.

2. దేవుడు ఇచ్చిన దర్శనం - ఆచరణ

ఆమె కేవలం ఒక పట్టణాన్ని మాత్రమే కాదు, మూడు పట్టణాలను కట్టించింది:

1. దిగువ బేతోరోను 2. ఎగువ బేతోరోను 3. ఉజ్జేన్ షెయెరా (ఆమె పేరు మీదుగానే దీనికి

పేరు వచ్చింది) (1 దినవృత్తాంతములు 7:24).

బేతోరోను పట్టణాలు వ్యూహాత్మకంగా చాలా కీలకమైనవి. తరువాతి కాలంలో యుద్ధాలలో ఇవి ఇశ్రాయేలుకు రక్షణ కవచాలుగా నిలిచాయి. దేవుడు మనకు ఇచ్చే సామర్థ్యం మనకు మాత్రమే కాదు, మన తర్వాతి తరాల రక్షణకు కూడా ఉపయోగపడాలి.

3. హద్దులను చెరిపేసిన నాయకత్వం

ఆ కాలంలో నిర్మాణ రంగం మరియు పట్టణ స్థాపన పూర్తిగా పురుషుల ఆధీనంలో ఉండేది. కానీ షెయెరా తనకున్న ప్రతిభతో, నాయకత్వ లక్షణాలతో ఆ హద్దులను అధిగమించింది. బైబిల్‌లో పట్టణాలు కట్టించిన ఏకైక స్త్రీగా నిలిచిపోయింది.

పరిచర్యలో కానీ, లోకంలో కానీ దేవుడు పిలిచినప్పుడు స్త్రీ, పురుష భేదం లేకుండా ఎవరినైనా అసాధారణమైన కార్యాలకు వాడుకోగలడు (గలతీయులకు 3:28).

ముఖ్యమైన అంశాలు

విధ్వంసం నుండి నిర్మాణం వైపు: ఆమె వంశం నాశనమైన చోటే ఆమె నిర్మాణాలను చేపట్టింది. మన జీవితంలో కూడా పడిపోయిన చోటే దేవుడు మనల్ని నిలబెడతాడు.

శాశ్వతమైన సాక్ష్యం: పట్టణాలు కనుమరుగైపోవచ్చు కానీ, ఆమె చేసిన పని బైబిల్‌లో శాశ్వతంగా లిఖించబడింది. మనం దేవుని కోసం చేసే ఏ చిన్న పని కూడా వ్యర్థం కాదు (1 కొరింథీయులకు 15:58).

భవిష్యత్తు తరాలకు పునాది: ఆమె కట్టించిన పట్టణాలు యెహోషువ కాలంలో, సొలొమోను కాలంలో ఎంతో ఉపయోగపడ్డాయి. మన ఆత్మీయ పునాదులు మన పిల్లల భవిష్యత్తును కాపాడాలి.

ప్రియ పాఠకా! షెయెరా జీవితం మన ఆధ్యాత్మిక జీవితాలకు సరికొత్త పాఠం. సరిచూచుకుందాం! సరిచేసుకుందాం! సాగిపోదాం! ఆ నిత్యమైన గమ్యాన్ని చేరేవరకు! అట్టి కృప ధన్యత ప్రభువు మనకు అనుగ్రహించును గాక! ఆమెన్!!

ముగింపు ప్రార్థన

"ప్రభువా, షెయెరావలె మేమందరము నీ రాజ్యము కొరకు పనివారిగా ఉండుటకు సహాయము చేయండి. మా పరిస్థితులు ఎలా ఉన్నా, నీవు ఇచ్చిన ప్రతిభను వాడుతూ అనేక ఆత్మీయ నిర్మాణాలను చేపట్టి, సంఘాన్ని బలపరిచే కృపను మాకు ప్రసాదించమని యేసు నామమున అడుగుచున్నాము తండ్రీ, ఆమేన్!"



పెన్సిల్ కథ

స్వీయ పరిశీలన

ఒక పెన్సిల్ తయారీదారుడు, పెన్సిల్‌ను బాక్స్‌లో పెట్టడానికి ముందు దాన్ని పక్కకు తీసి ఇలా అన్నాడు:

"నిన్ను ప్రపంచంలోకి పంపే ముందు నువ్వు తెలుసుకోవాల్సిన 5 విషయాలు ఉన్నాయి. వీటిని ఎల్లప్పుడూ గుర్తుంచుకో, ఎప్పటికీ మరచిపోకు; అప్పుడు నువ్వు అత్యుత్తమ పెన్సిల్‌వి కాగలుగుతావు."

పెన్సిల్ తెలుసుకోవలసిన 5 సూత్రాలు

1. 

"నువ్వు ఎన్నో గొప్ప కార్యాలు చేయగలవు, కానీ నిన్ను ఒకరి చేతికి అప్పగించుకున్నప్పుడు మాత్రమే అది సాధ్యమవుతుంది."

2. 

"నువ్వు ఎప్పటికప్పుడు పెన్సిల్ చెక్కే క్రమంలో ఎంతో నొప్పిని అనుభవిస్తావు, కానీ ఒక మంచి పెన్సిల్‌గా మారడానికి ఆ నొప్పి నీకు ఎంతో అవసరం."

3. 

"నువ్వు ఎలాంటి తప్పులను చేసినా వాటిని సరిదిద్దటానికి నీ దగ్గర ఎప్పుడూ ఎరైజర్ ఉండాలి."

4. 

"నీలో అత్యంత ప్రాముఖ్యమైన భాగం (గ్రాఫైట్), అది నీ లోపల ఉన్నప్పుడే నీ విలువ"

5. 

"నువ్వు ఏ ఉపరితలంపై రాస్తున్నా, నీ ముద్రను వేయాలి. పరిస్థితి ఎలాంటిదైనా నువ్వు రాయడం మాత్రం ఆపకూడదు."



పెన్సిల్ ఈ సూత్రాలను అర్థం చేసుకుని, గుర్తుంచుకుంటానని తన తయారీదారునికి ప్రమాణం చేస్తూ, బాక్స్‌లోకి వెళ్ళింది.

ఇప్పుడు ఈ 5 సూత్రాలను మన జీవితంలోకి అన్వయించుకుందాం!

1. 

నువ్వు దేవుని చేతికి నిన్ను నువ్వు అప్పగించుకున్నప్పుడు, అలాగే నీలోని నైపుణ్యాలను ఇతరుల మంచి కోసం ఉపయోగించినప్పుడు ఎన్నో గొప్ప కార్యాలు చేయగలవు.

2. 

జీవితంలో నీవు రకరకాల సమస్యలను ఎదుర్కోవడం ద్వారా నువ్వు ఎప్పటికప్పుడు మానసిక వేదనను అనుభవిస్తావు, కానీ ఒక బలమైన వ్యక్తిగా మారడానికి ఆ అనుభవాలు నీకు దోహదపడతాయి.

3. 

నువ్వు చేసిన తప్పులు సరిదిద్దబడాలి అంటే నువ్వు దేవునిని కలిగివుండాలి. అప్పుడే నీ తప్పులు/పాపాలు యేసు రక్తంచే పరిహరింపబడి పరిశుద్ధునిగా మార్చబడతావు.

4. 

నీలో అత్యంత ప్రాముఖ్యమైనది నీ అంతరంగం (హృదయం) మాత్రమే. అది ఎటువంటి కల్మషం లేకుండా జాగ్రత్తగా కాపాడుకోగలిగితేనే నీ విలువ!

5. 

నువ్వు అడుగుపెట్టే ప్రతి చోటా నీ మంచి ముద్రను వేయాలి. పరిస్థితి ఎలా ఉన్నా నీ బాధ్యతలను నువ్వు నెరవేరుస్తూనే నీ నడకను కొనసాగిస్తుండాలి.




నీతి:

నీ జీవితం నిరర్థకమైనది కాదు.
నువ్వు ఒక ప్రత్యేకమైన వ్యక్తివి,
నీ లక్ష్యాన్ని నువ్వు మాత్రమే నెరవేర్చగలవు!



Kids Corner

Please help Moses climb Mount Sinai



Bible Quiz

Adam & Eve

Match the question with the answer on the right.

___ In the beginning, how did Yah water the earth?

___ How did God make Adam?

___ Where did God plant a garden?

___ Why was Adam put in the garden?

___ How did Yah make Eve?

___ Who named all the birds and livestock?

___ Why did Adam name his wife Eve?

___ Who first ate fruit from the tree of knowledge of good and evil?

___ When Adam and Eve saw they were naked, what did they do?


___ Where did Yah send them after they ate from the tree of knowledge?

___ What were the names of Adam and Eve's five children?

1. Eden
2. Adam
3. Made loincloths
4. She was mother of all the living
5. A mist rose from the ground
6. To work
7. Out of the garden
8. From one of Adam's ribs
9. From the dust of the ground, and gave him the breath of life
10. Cain, Abel, Seth, Awan, Azura, Aclima
11. Eve



Join the dots using the numbers



సెప్టెంబర్ గళ్ళనుడికట్టు

కూర్పు: శ్రీమతి జ్యోతి పాల్



సూచనలు :

1. స్పందనలో ప్రింట్ చేసిన సెప్టెంబర్ 2026 గళ్ళనుడికట్టు పూర్తి చేసి కట్ చేసి మాకు పంపాలి. వేరుగా పంపినవి స్వీకరింపబడవు.
2. పూర్తి చేసిన సెప్టెంబర్ 2026 గళ్లనుడికట్టు మాకు వచ్చే నెల అనగా (అక్టోబర్ 2026 లోపు) మాకందేటట్టు పంపాలి.

పూర్తి చేసి పంపినవారి పేరు: .....

స్పందన కోడ్ నెంబరు: .....

ఊరి పేరు: .....


అడ్డం :

1. - - - - - హస్త కృతాలయములలో నివసింపడు. (అపొ.కా.)
5. మీలో ఎవనికైనను జ్ఞానము కొదువగా ఉన్నయెడల అతడు దేవుని అడుగవలెను,... ఆయన ఎవనిని గద్దింపక అందరికిని - - - - - దయచేయువాడు. (యాకోబు)
7. మనము నమ్మదగని వారమైనను, ఆయన నమ్మదగినవాడుగా ఉండును; ఆయన తన - - - - నకు విరోధముగా ఏదియు చేయలేడు. (2 తిమోతి)
9. అప్పుడు ఇదిగో దేవుని నివాసము మనుష్యులతో కూడ ఉన్నది, ఆయన వారితో - - - - - - - , వారాయన ప్రజలైయుందురు, (ప్రకటన)
12. మన ప్రభువైన యేసుక్రీస్తు అను తన కుమారుని సహవాసమునకు మిమ్మును - - - - దేవుడు నమ్మతగినవాడు. (1 కొరింథీ)
14. హనోకు దేవునితో - - - - తరువాత దేవుడతని తీసికొనిపోయెను గనుక అతడు లేకపోయెను. (ఆదికాండం)
16. బోయజు బేత్లెహేమునుండి వచ్చియెహోవా మీకు తోడై యుండును - - - చేను కోయువారితో చెప్పగా... (రూతు)
18. సదాకాలము యెహోవాయందు నా - - నిలుపుచున్నాను. (కీర్తన)
20. - - - పెట్టబడి పదునుగల క్రొత్తదైన నురిపిడి మ్రానుగా నిన్ను నియమించియున్నాను. (యెషయా)
21. సమస్తమును - - - - మేలైనదానిని చేపట్టుడి. (1 థెస్స)
22. పెండ్లికుమారుడు ఆలస్యము చేయగా వారందరు - - - నిద్రించు చుండిరి.
23. వారు వేడుకొనక మునుపు నేను ఉత్తరమిచ్చెదను వారు - - - చేయుచుండగా నేను ఆలకించెదను. (యెషయా)
24. ఆయన కంసాలి అగ్నివంటివాడు, చాకలివాని - - వంటి వాడు; (మలాకీ)
25. నా సఖీ, నీవు - - పట్టణమువలె నుందరమైన దానవు. యెరూషలేమంత సౌందర్యవంతురాలవు టెక్కెముల నెత్తిన సైన్యమువలె భయము పుట్టించు దానవు

నిలువు :

1. నేను తండ్రిని వేడుకొందును, మీయొద్ద ఎల్లప్పుడు నుండుటకై ఆయన వేరొక ఆదరణకర్తను, అనగా - - - - - - - - ఆత్మను మీకనుగ్రహించును. (యోహాను)
2. మన దేవుని మందిరపు సేవనిమిత్తము ప్రతి సంవత్సరము - - - వెండిలో మూడవ వంతు ఇచ్చెదమని నిబంధన చేసికొంటిమి. (నెహెమ్యా)
3. సత్యవిషయమైన అనుభవజ్ఞానము వారికి కలుగుటకై, దేవుడొక - - ఎదురాడు వారికి మారుమనస్సు దయచేయును; (2తిమోతి)
4. భూమికి ఆజ్ఞనిచ్చువాడు ఆయనే ఆయన వాక్యము బహు - - ముగా పరుగెత్తును. (కీర్తనలు)
5. వాటి కాలమున - - - - - - ఇల్లు చేరునట్లు పూర్ణవయస్సు గలవాడవై నీవు సమాధికి చేరెదవు. (యోబు)
6. తన రాజ్యమంతటిపైన అధిపతులుగా ఉండుటకై నూట ఇరువదిమంది యధిపతులను నియమించుటకు దర్యావేషునకు ఇష్టమాయెను. వారిపైన ముగ్గురిని ప్రధానులగా నియమించెను; ఆ ముగ్గురిలో దానియేలు - - - .
8. ఆలోచించుము, దేవుడు శక్తిమంతుడై ఘనత - - - - వాడు ఆయనను పోలిన బోధకుడెవడు?
10. సకల జనములకు సువార్త - - - ప్రకటింపబడవలెను. (మార్కు)
11. ప్రతి పల్లము పూడ్చబడును ప్రతి కొండయు మెట్టయు పల్లము చేయబడును వంకర మార్గములు తిన్ననివగును కరకు మార్గములు - - - వగును. (లూకా)
13. యోనాతాను తన దుప్పటిని తన కత్తిని తన విల్లును - - - -ను తీసి దావీదున కిచ్చెను. (1 సమూయేలు)
15. సైనికుడెవడును యుద్ధమునకు పోవునప్పుడు, తన్ను దండులో చేర్చుకొనినవానిని సంతోషపెట్టవలెనని ఈ జీవన వ్యాపారములలో - - కొనడు. (2 తిమోతి)
17. వారు తమ ఖడ్గముచేత దేశమును స్వాధీనపరచు కొనలేదు... నీవు వారిని - - - - - వి గనుక నీ దక్షిణహస్తమే నీ బాహువే నీ ముఖకాంతియే వారికి విజయము కలుగజేసెను.
19. మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని, తన్ను తానే - - - - చేసికొనెను.
21. నీవు యౌవనేచ్ఛలనుండి పారిపొమ్ము, - - - హృదయులై ప్రభువునకు ప్రార్థన చేయువారితోకూడ నీతిని విశ్వాసమును ప్రేమను సమాధానమును వెంటాడుము. (2 తిమోతి)
23. అయినను వేదనపొందిన దేశముమీద - - నిలువలేదు.

గమనిక : 6 నెలలు వరుసగా పాల్గొని కరెక్ట్ జవాబులతో గళ్ళనుడికట్టు చేసి పంపిన విజేతలకు ప్రత్యేక బహుమతి ఇవ్వబడును. అంతేకాకుండా మీ పేరు మీ ఫోటో స్పందనలో ప్రచురించబడును






జూలై గళ్ళనుడికట్టు సమాధానాలు

అడ్డం: 1.సత్యస్వరూపి 4.కటాక్షము 6.వణికెను 7.పగ 9.తులము 10.నిపుణత 11.తౌ 12.నిత్యా 15.జ్వాల 16.తథాస్తు 17.దీనదశల 19.యేసు నామము 21.ఒక సున్న 25.ముమ్మారు 26.పరీక్ష

నిలువు: 1.సర్వోన్నతుడు 2.స్వభావము 3.పిడికెడు 4.కన్య 5.క్షమాపణ 8.గతకాల 10.నిత్యానందము 13.క్రీస్తు 14.పుదీనా 15.జ్వాలలు 18.నమస్కారము 20.సున్నము 22.కన్ను 23.కుప్ప 24.శిక్ష

విజేతల పేర్లు - అనంతపురం: ప్రసాద్ పాల్, పరిమళ జెసన్, జయమ్మ లాబాను, ప్రసన్న, మనోరంజితమ్మ, విమలా సుఖేశిని, రత్నా రాబర్ట్, సరోజిని, మనోహరమ్మ చిత్తూరు: మేరీ పుష్పవేణి, విజయ కుమారి, సూసన్ దేవకుమారి తూ.గో.జిల్లా : మెర్సీ లారెన్స్, సత్యవతి రాజ్ గుంటూరు: వై.వి. ప్రకాశ్‌కుమార్, సోత్రవాణి; హైదరాబాద్: మెర్సీ మైఖేలన, సత్యకుమారి, గ్రేషియస్, మెర్సీ ప్రభావతి కృష్ణా: ఎస్తేరమ్మ కర్నూల్: రత్నమయ్య, రఘు రామయ్య, దేవమణి, జయమణి, శ్యామలాదేవి, రాజలీల, ప్రసన్న సతీష్, జేన్ ఆనందరావు విజయవాడ: మేరీ విశ్రాంతమ్మ నెల్లూరు: హిల్డా మార్గరేట్, జీవన్ ప్రకాశం: భారతీ ఆండ్రూస్, స్వర్ణలత, స్తోత్రవాణి, దయారత్నం, యెహోషువ, సరళమ్మ, ఫ్లారెన్సమ్మ ప.గో.జిల్లా: విజయ నిస్సీ, సత్యవతి రాజు, జెమీమా సూసన్ కడప: రాజబాబు, పద్మావతి, శారా సుగుణమ్మ, మనోరంజితమ్మ, భారతీ ఆండ్రూస్, స్వర్ణలత సుందరం, హేమలత, భారతీ దేవప్రియం విశాఖ: సత్యనారాయణ వరంగల్: శోభారాణి, కెంపు రత్నకుమారి, దీనా క్రిస్టఫర్



అనుదిన మీ ఆధ్యాత్మికాభివృద్ధి కోసం
డా॥ దేవ గారి ఆత్మీయ వర్తమానాలు

మన ప్రియతమ దైవజనులు డా॥ దేవసహాయం దండల గారి ఆత్మీయ వర్తమానాలు వేలాదిమంది ప్రజలకు ఆధ్యాత్మిక ఆశీర్వాదాలు కలిగించి ఆత్మ రక్షణ, శాంతి, సంతోషం, సమాధానం, సౌభాగ్యం ప్రసాదించే దేవుని వాక్య సందేశాలు ఇప్పుడు ప్రతిరోజూ ప్రసారమవుతున్నాయి! ఎంతో వ్యయప్రయాసలతో కూడిన టి.వి సేవ కోసం నిత్యమూ ప్రార్థించండి. దేవుడు ప్రేరేపిస్తే... ఆర్థికంగా సహకరించండి.

ప్రతి రోజు ఉ॥ 5:30 గం.లకు (ఆదివారం, గురువారం తప్ప) శుభవార్త టివిలో

ప్రతి రోజు రాత్రి 8:00 గం.లకు ప్రార్థన టివిలో

51-4-12, పాత ఇయస్‌వి హాస్పిటల్ రోడ్, గుణదల, విజయవాడ 520004 94901 13300, 7416 111 777

స్పందన బైండింగ్ బుక్స్ మీ కోసం సిద్ధం!

అనేకులు గత సంవత్సరాలలో స్పందన మాసపత్రికలో ప్రచురించిన శ్రేష్ఠమైన ప్రసంగాలను, ధ్యానాంశాలను, నచ్చిన శీర్షికలను ఎంతో అపురూపంగా దాచుకుంటారు. నూతనంగా చేరిన చందాదారులు మునుపటి సంచికల కోసం అడుగుతున్నారు. ఇటువంటి వారందరి ఆసక్తిని బట్టి గత సంవత్సరాలలో ప్రచురించిన స్పందన మాసపత్రికలను సంవత్సరాల వారిగా, ప్రతి సం॥లో 12 మాసపత్రికలను ఒక పుస్తకముగా బైండింగ్ చేయించి సిద్ధపరిచాము. ఇప్పుడు 2025 సం॥ బైండింగ్ బుక్ సిద్ధముగా వున్నవి. మీ ఆధ్యాత్మిక జీవితాలకు ఎంతగానో ఉపయోగపడే ఈ పుస్తకము కావలసిన వారు రు. 500/- చెల్లించి రిజిస్టర్ పోస్ట్‌లో పొందగలరు.



Scan QR Code

మా అడ్రస్ - స్పందన
డోర్ నం. 51-4-12, ఇయస్పై హాస్పిటల్ రోడ్,
గుణదల, విజయవాడ - 520004.
ఫోన్ : 94 90 11 33 00

LITTLE ANGEL HOME

పేద & అనాధ పిల్లల కోసం
లిటిల్ ఏంజెల్ హోమ్
(LITTLE ANGEL HOME)

ఆశ్రయం - ఆహారం - విద్య - ప్రేమ - భవిష్యత్తు

"చిన్న బిడ్డలను నాయొద్దకు రానియ్యుడ.... దేవుని రాజ్యము ఈలంటివారిదే!"
మార్కు 10.14

అనాధలకు ఆదరణ...
పేద పిల్లలకు విద్యాబలం...
సేవే మా లక్ష్యం - ప్రేమే మా మార్గం

Scan QR Code



విద్య నేర్పిడం
ఆహారం అందించడం
ప్రేమ పంచడం

51-4-12, పాత ఇ.యస్.వి. హాస్పిటల్ రోడ్, గుణదల, విజయవాడ 520004
9490113300
మీ ప్రార్థనలు, ప్రోత్సాహం, సహకారం మాకు అమూల్యమైన బలం

దేవుని పరిచర్యలో

మీ ప్రేమ మీ సహకారం

నిత్యఫలమిచ్చే విత్తనం



మీ సహకారం - అనేక ఆత్మల ఆశ

మీ విశ్వాసపూర్వక సహకారం ద్వారా సువార్త మరింత దూరం చేరుతోంది. అనేక ఆత్మలు క్రీస్తును తెలుసుకుంటున్నాయి.

ప్రార్థన... ప్రేమ... పరిచర్య...

మీ ప్రార్థనలు మా బలము, మీ సహాయం మా పరిచర్యకు ఆధారం. దేవుడు మిమ్ములను ఆశీర్వదించును గాక!

దేవుని మహిమార్థమైన పరిచర్యలు

సువార్త ప్రకటన, ప్రార్థన, ఆధ్యాత్మిక శిక్షణ, పేదలకు సహాయం, స్పందన పత్రిక ప్రచురణ... ఇవన్నీ మీ సహకారంతో సాధ్యం.

దాతృత్వంతో విత్తండి - దేవుడే అభివృద్ధిపరుస్తాడు

మీరు నేడు విత్తే ప్రతి సహకార విత్తనం, రేపటి అనేక ఆత్మల రక్షణకు, కుటుంబాల మార్పుకు, మంచి సమాజ నిర్మాణానికి

"ప్రుచ్చుకొనుట కంటె
ఇచ్చుట
ధన్యము."

అపొస్తలుల కార్యములు 20:35

మన స్పందన పరిచర్యకు ఆర్థికంగా సహకరించే ప్రియులు
బ్రదర్ సిహెచ్. జాన్ గారు, సిస్టర్ పద్మ గారు, వారి సంతానం డా॥ లావణ్య, డా॥ భానుప్రకాశ్



ప్రభువైన యేసుక్రీస్తు ఈ కుటుంబాన్ని సమృద్ధిగా ఆశీర్వదించి,
వారు చేసే ప్రతి సత్క్రియకు నూరంతల ఫలితాన్ని అనుగ్రహించి,
ప్రతి అవసరాన్ని క్రీస్తు మహిమగల ఐశ్వర్యము చొప్పున తీర్చును గాక!

దేవుని రాజ్య విస్తరణ
మన లక్ష్యం
మీ భాగస్వామ్యం
మాకు అవసరం!

APTEL 06101 RNI No. 32106/76, Regd. No. VJ/057/2024-26,
Date of Posting - August 1st or 2nd 2026, Date of Publishing 25th July 2026, No. of Pages - 24

From : The Editior SPANDANA MAGAZINE, P. O. BOX 819
51-4-12, Old ESI Hospital Road, Gunadala, Vijayawada - 520004, AP, INDIA. Cell: 94 90 11 33 00